డిగ్రీ కళాశాల లెక్చరర్‌కి డాక్టరేట్

సవిత

మంచిర్యాల అర్బన్, జనవరి 5 : మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాసం సవితకి ఉస్మానియా విశ్వవిద్యాలయం 'సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ నోవెల్ హిటిరోసైక్లిక్ ట్రయాజోల్ అండ్ ఐసొగ్జాజోల్ డెరివేటివ్స్' అనే అంశంపై డాక్టరేట్‌ని ప్రదానం చేసింది. డాక్టరేట్ పొందిన ఆర్. సవితను కళాశాల ప్రిన్సిపాల్ డీ సుమతి, వైస్ ప్రిన్సిపాల్ శివలీల, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

డీజే యజమానిపై కేసు నమోదు

మందమర్రి, జనవరి 5: పెళ్లి బరాత్‌లో డీజే సౌండ్స్‌ను ఉపయోగించి న్యూసెన్స్ క్రియేట్ చేసిన డీజే యజమానిపై కేసు నమోదు చేసి డీజేను సీజ్ చేసినట్లు మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. బ్లూకోల్ట్స్ పోలీసులపై డీజే యజమాని మహమ్మద్ సల్మాన్ అలియాస్ చోటు దురుసుగా ప్రవర్తించినట్లు తెలిపారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి డీజేలు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

తాండూర్, జనవరి 5 : తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టంపేటకు చెందిన గోమాస శ్రీనివాస్ అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు తాండూర్ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం గోమాస శ్రీనివాస్ గత నెల 7వ తేదీన వారణాసి తీర్థయాత్రకు వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి వెళ్లాడని తెలిపారు. గురువారం నాటికి ఆచూకీ లభించకపోవడంతో గోమాస శ్రీనివాస్ తమ్ముడు గోమాస జగదీశ్ తాండూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన సోదరుడు ఆచూకీ తెలియడంలేదని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస్ గురించి తెలిస్తే 8712656575 పోలీస్ స్టేషన్ నంబర్‌కు సమాచారం అందించగలరని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రియమైన పాఠకులారా...
GST 5% వర్తించును
సంప్రదించండి: 91827 77676, 91827 77679
లేదా 91827 77671, 91827 77677

పత్తి నిల్వలపై జర భద్రం..!

- షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలపై అప్రమతంగా ఉండాలి

నెన్నెలలో నిల్వ చేసిన పత్తి

నెన్నెల, జనవరి 5 : పత్తి చేతికి వచ్చే ముందు, ఏరిన పత్తిని నిల్వ చేసినప్పుడు అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోకపోతే తీవ్రంగా నష్టం జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా గ్రామాల్లో నిండుగా తెల్లబంగారం నిల్వలు దర్శనమిస్తున్నాయి. ఇం డ్లు, ఇంటి సమీపంలో నిల్వ చేశారు. గతంలో పత్తి నిల్వలో సరైన అవగాహన లేక అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి పత్తితో పాటు ఇండ్లు దగ్ధమై రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అగ్ని ప్రమాదాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

- పత్తిని నిల్వ చేసిన ప్రదేశంలో వేలాడుతున్న కరెంటు తీగలు లేకుండా చూసుకోవాలి.
- సేకరించిన పత్తిని ఎప్పటికప్పుడు మార్కెట్‌కు తరలిస్తే మేలు.
- ఇంటికి తీసుకురాకుండా సాధ్యమైనంత వరకు ఆరు బయటనే నిల్వ చేయాలి
- కరెంటు తీగల సమీపంలో నిల్వచేయవద్దు
- పత్తి నిల్వల వద్ద నేగళ్లు, చలి మంటలు వేయ కుండా చూసుకోవాలి
- పత్తి నిల్వలకు పిల్లలను దూరంగాఉంచాలి.
- సిగరేట్, బీడి తాగే వారు సమీపంలో రాకుండా చూడాలి
- పత్తిని లారీల్లో డీసీఎంలో లోడింగ్ చేసే ముందు గ్రామంలోని విద్యుత్ తీగల ఎత్తును చూసుకోవాలి
- విద్యుత్ తీగల కింద నుంచి పత్తి తీసుకుని పోయేముందు జాగ్రత్తగా ఉండాలి
- పత్తి నిల్వ చేసే ముందు అందుబాటులో నీటి వసతి తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి
- పత్తి నిల్వలపై ఎప్పటికప్పుడు కవర్లతో కప్పి ఉండేలా చూసుకోవాలి

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

వేమనపల్లి, జనవరి 5 : వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయం, నీల్వాయిలో శుక్రవారం కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమనపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం దస్నాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను సందర్శించారు. పోడు భూముల పట్టాల విషయం సీఎం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అనంతరం నీల్వాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం చేయాల్సిన సూచనలను వివరించారు. అంతకుముందు ఎమ్మెల్యే వినోద్‌ను ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, జడ్పీటీసీ స్వర్ణలత, ఎంపీటీసీ సంతోష్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మయ్య , తహసీల్దార్ సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, సర్పంచులు తలండి స్వరూపారాణి, తాటిపాముల రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ ఉదయ్, కన్నెపల్లి ఎంపీపీ సృజన, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కాల భైరవ జయంత్యుత్సవాలు

యాగం చేస్తున్న వేద పండితులు, భక్తులు

కోటపల్లి, జనవరి 5 : కోటపల్లి మండలం పారుపల్లి సమీపంలోని భైరవ కోనపై నిర్వహించిన కాల భైరవుడి జయంత్యుత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆలయ ఆవరణలో గురువారం రాత్రి దీపోత్సవంతో పాటు యాగం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. దీపోత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు హాజరై దీపాలను జై శ్రీరామ్ ఆకారంలో అలంకరించారు. గురువారం అర్ధరాత్రి వరకు ఆలయ ఆవరణలో జయంత్యుత్సవాలు నిర్వహించారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

తోకల సురేశ్(ఫైల్)

నివాళులర్పిస్తున్న భూక్యా జాన్సన్‌నాయక్

జన్నారం, జనవరి 5 : మండలంలోని జన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోకల సురేశ్(62)శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులను ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ పరామర్శించారు. మృత దేహం వద్ద నివాళులర్పించారు. సురేశ్ మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని సంతాపం తెలిపారు. అతని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, సర్పంచ్ జక్కు భూమేశ్, బీ గంగాధర్, జాడి గంగాధర్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, రాజు, తదితరులున్నారు.

సమయాన్ని వృథా చేయద్దు

బెల్లంపల్లిరూరల్, జనవరి 5: విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఇష్టపడి చదవాలని ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్, ఎన్ఎల్పీ ట్రైనర్ రాంటెంకి వెంకటయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు మంచి మార్కులు సాధించడానికి కావాల్సిన లర్నింగ్ స్కిల్స్, స్టడీ స్కిల్స్, కేరియర్ కౌన్సెలింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ రాజారమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళం

కోటపల్లి, జనవరి 5 : మండలంలోని పారుపల్లి జడ్పీ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ గర్మిళ్ల శాఖ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం విరాళంగా అందజేశారు. హెచ్ఎం గుండేటీ యోగేశ్వర్ విజ్ఞప్తి మేరకు సౌండ్ సిస్టం అందజేసినట్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోదుంపురం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోనల్ చైర్మన్ సద్దనపు రాంచందర్, శ్రీరామోజు రమేశ్ బాబు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

సుజిత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

మంచిర్యాల అర్బన్, జనవరి 5 : 2023 నవంబర్‌లో జేజేటీయూ ఆధ్వర్యంలో జరిగిన సౌత్, వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ చాంపియన్ షిప్‌లో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థిని మైదం సుజిత్ కాంస్య పతకం సాధించి ఈ నెల 8 నుంచి నిర్వహించనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. సుజిత్‌ను ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

దరఖాస్తు చేసుకోండి

చెన్నూర్, జనవరి 5: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెన్నూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పీ సరిత ప్రకటనలతో తెలిపారు.

'బీసీలకు 9 ఎంపీ స్థానాలు కేటాయించాలి'

మంచిర్యాల అర్బన్, జనవరి 5 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు బీసీ జనాభా ప్రాతిపదికన 9 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని బీసీ సంఘం ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాలలోని జన్మభూమినగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు 9 పార్లమెంట్ స్థానాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకన్న, జైపాల్ సింగ్, పట్టణ అధ్యక్షుడు బోడెంకి మహేశ్, శ్రీపతి రాములు, అంకం సతీశ్, అరేందుల రాజేశం, ఎం వెంకటేశ్వర్లు, కొత్త కొండ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గూడెం ఆదాయం రూ.6,28,066

దండేపల్లి, జనవరి 5: మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయానికి 37 రోజులకు వచ్చిన ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 6,28,066 వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ నవీన్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ముఖ్య అర్చకుడు రఘుసామి, రెనోవేషన్ కమిటీ సభ్యులు దీప్‌చంద్, రాజగురువయ్య, అర్చకులు, శ్రీసత్యనారాయణ సేవా సమితి సభ్యులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

దిగంబర్‌రావు కుటుంబానికి దుర్గం చిన్నయ్య పరామర్శ

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లిరూరల్, జనవరి 5: బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ దిగంబర్‌రావు కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. దిగంబర్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దిగంబర్‌రావు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు సింగం గణేశ్‌గౌడ్, ఆకెనపల్లి ఎంపీటీసీ పీ సుభాష్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎం.రాజశేఖర్, సర్పంచ్ గుర్రాల రాయమల్లు, ఎంపీటీసీ పీ మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు కొమ్మెర లక్ష్మణ్, కాంపల్లి విశాల్, రెడ్డి పోషం తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచార వ్యయాలపై ముసాయిదా పట్టిక

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, జనవరి 5 : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ప్రచార సంబంధిత వ్యయాల ముసాయిదా పట్టికను రూపొందించినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో ఎన్నికల ఖర్చుల పరిశీలకుడు హన్మంతరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్, ఆర్డీవో రాములు, చెన్నూరు ప్రత్యేక సబ్ కలెక్టర్ సిడాం దత్తుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు వ్యయ పరిమితికి లోబడి ఖర్చుచేయాలన్నారు. ప్రచారం కోసం వినియోగించే వాహనాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, సభలు, సమావేశాల ఖర్చులు, మైకులు, పోస్టర్లు, ప్రకటనలు, జెండాలు, భోజనం, తాగునీరు ఇతర ప్రతి అంశానికీ సంబంధించి ఖర్చును నిర్ణయించి ముసాయిదా పట్టికను రూపొందించినట్లు తెలిపారు. దీనిపై అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

మంచిర్యాల టౌన్ : ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ఆపరేటర్లు

భీమారం తహసీల్ కార్యాలయంలో..


దండేపల్లి : పెద్దపేటలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో రాములు

మంచిర్యాలటౌన్, జనవరి 5: ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్లో జిల్లా, మండలం, పట్టణం, గ్రామాల వారీగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన శిక్షణను గురువారం హైదరాబాద్‌లో ఇచ్చారు. ప్రతి మున్సిపాలిటీ, మండలం నుంచి ఆన్‌లైన్ శిక్షణ కోసం ఆపరేటర్లు ఈ శిక్షణకు హాజరయ్యారు. ఈ నెల 17లోగా ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. శిక్షణ పొందిన ఆపరేటర్లు మిగతా ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. వచ్చిన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేరకు కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకోవాలని అధికారులకు సూచించారు. ఆరురోజుల్లో మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆరు గ్యారెంటీలకు 36 వార్డుల్లో కలిపి 24,471 దరఖాస్తులు రాగా ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు 694 వచ్చాయి. శుక్రవారం మధ్యాహ్నం నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదుచేస్తున్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజాపాలన కేంద్రాల్లో వార్డు ఆఫీసర్లు, సిబ్బంది దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, స్పెషల్ ఆఫీసర్లు ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను పర్యవేక్షించారు.

భీమారంలో..

భీమారం, జనవరి 5 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను శుక్రవారం ఎంపీడీవో, తహసీల్, ఐకేపీ కార్యాలయాల్లో ప్రారంభించారు. నమోదు చేయడంపై ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. తహసీల్దార్ విశ్వంభర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం త్రయంబకేశ్వర్ ఈ సెంటర్లను దగ్గర ఉండి పరిశీలించారు. 8 కంప్యూటర్ల ద్వారా నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దు : ఆర్డీవో

దండేపల్లి, జనవరి5: ప్రజాపాలనలో దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మంచిర్యాల ఆర్డీవో రాములు సూచించారు. దండేపల్లి మండలంలోని పెద్దపేటలో ప్రజాపాలన కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. రేషన్ కార్డులు లేకున్నా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని నెల్కివెంకటాపూర్, తానిమడుగు, ద్వారక గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగారాణి, మండల ప్రత్యేకాధికారి స్వామిరెడ్డి, ఎంపీడీవో మల్లేశ్, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఆర్ఐలు చంద్రమౌళి, భూమన్న, ఎంపీవో శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రేమళ, జాడి మాధవి, కర్నాల గీత, వ్యవసాయాధికారి అంజిత్‌కుమార్, జీపీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలున్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

దండేపల్లి మండలంలోని నెల్కివెంకటాపూర్‌లో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల తిరుపతి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నాడు. కేసులు, ఎఫ్ఐఆర్ కాపీలు ఉంటేనే ఉద్యమకారుడిగా కాంగ్రెస్ గుర్తించడం ఎంతవరకు సమంజమని విమర్శించారు. ఎఫ్ఐఆర్ కాపీలు దరఖాస్తులో జత చేయమని అడగడం సమంజసం కాదన్నారు. తెలంగాణ మలిదశ పోరాటంలో ఎన్నో ఉద్యమాలు చేశామని, వాటికి సంబంధించి పత్రికల్లో వచ్చిన క్లిప్పింగ్‌లు జతచేశామని తెలిపారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 5 : మండలంలోని పారుపల్లి, లింగన్నపేట, దేవులవాడ, రాంపూర్‌లో దరఖాస్తుల స్వీకరణలో కార్యక్రమంలో ఎంపీడీవో కే భాస్కర్, ఎంపీవో అక్తర్ మొహియొద్దీన్, ఏవో మహేందర్, తహసీల్దార్ మహేంద్రనాథ్, డీటీ నవీన్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ బద్రీనాథ్ స్వామి, మిషన్ భగీరథ ఏఈ వివేక్, సర్పంచ్‌లు పూరెళ్ల వెంకటమ్మ, దాగామ రాజు, రమేశ్, పిల్లి భారతి, పంచాయతీ కార్యదర్శులు గోదారి తిరుపతి, సద్దనపు శిల్పాచారి, దామోదర్ రెడ్డి, కోట శ్యామల పాల్గొన్నారు.

చెన్నూర్‌లో

చెన్నూర్, జనవరి 5: చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డుల్లో అధికారులు శుక్రవారం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ గంగాధర్ ఈ కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

జన్నారంలో..

జన్నారం, జనవరి 5 : మండలంలోని కిష్టాపూర్, ధర్మారం, కవ్వాల్, కామన్‌పెల్లి గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో డీటీ రామ్మోహన్, ఎంఈవో విజయ్‌కుమార్, ఆర్ఐ భాను చందర్, సందేశ్, దుర్గం గంగాధర్, వీ నర్సాగౌడ్, మచ్చ శంకరయ్య, ముజఫర్ అలీఖాన్, పేరం శ్రీనివాస్, మానస పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, జనవరి 5 : మండలంలోని నీలాయిపల్లి, గోపాల్‌నగర్ గ్రామాల్లో దరఖాస్తులను తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సర్పంచ్‌లు రేపాక సునీత, గజ్జెల బక్కమ్మ, ఎంపీటీసీ సూరం రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి

సీఅండ్ఎండీకి టీబీజీకేఎస్ నాయకుల వినతి


సీఅండ్ఎండీకి అభినందనలు తెలుపుతున్న టీబీజీకేఎస్ నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 5 : సింగరేణి సంస్థ సీఅండ్ఎండీగా బాధ్యతలు చేపట్టిన ఎన్ బలరాంను శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో టీబీజీకేఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. టీబీజీకేఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఏరియా చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్, ఆర్గనైజర్ అన్వేష్ రెడ్డి సీఅండ్ఎండీ బలరామ్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి పరిస్థితులపై, కార్మికుల సమస్యలపై చర్చించారు.

ఎస్టీ ఎంప్లాయీస్ నాయకుల శుభాకాంక్షలు

మందమర్రి, జనవరి 5: సింగరేణి నూతన సీ అండ్ ఎండీగా బాధ్యతలను చేపట్టిన బలరాం నాయక్‌కు గురువారం సింగరేణి ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ మందమర్రి ఏరియా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో చైర్మన్‌ను కలిసి నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సింగరేణిలో ఎస్టీ ఎంప్లాయీస్ సమస్యలను సీ అండ్ ఎండీ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ, మందమర్రి ఏరియా ప్రధాన కార్యదర్శి అంగోతు రవికుమార్, గొల్ల రమేశ్, భూక్యా నాగేశ్వర్‌రావు, కృష్ణప్రసాద్, బానోత్ బాసు, జరపల రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఅండ్ఎండీకి అభినందనలు తెలుపుతున్న నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 5: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు సీఅండ్ఎండీ బలరామ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో హైపవర్ కమిటీ ఒప్పంద వేతనాలు అమలు చేయాలని సీఅండ్ఎండీని కోరినట్లు తెలిపారు. జీవో నంబర్ 22ను వెంటనే అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ దవాఖానలు, సింగరేణి వైద్యం అందించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన లీవులు, హక్కులు కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి సీఅండ్ఎండీ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అక్బర్ ఆలీ, రీజియన్ కార్యదర్శులు బుర్ర తిరుపతి, అఫ్రోజ్‌ఖాన్, క్రిస్టాఫర్, శంకర్, కృష్ణ పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

శ్రీరాంపూర్, జనవరి 5 : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ శుక్రవారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి వెంకన్న సీఅండ్ఎండీ బలరాంను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల వేతనాలు పెంచి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్‌బీ వేతనాలు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ డిపార్ట్‌మెంట్లలో ఔట్ సోర